RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ గురువారం 13.02.2026 సంపుటి : 03 సంచిక :70ఎజీలు : 08 వెల : రూ.5

Karimnagar Friday 13.02.2026 Volume: 03 Issue 70 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## క్యాంపు రాజకీయాలు మొదలు

చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి ముందస్తుగానే వ్యూహం



మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో క్యాంపునకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికలు ముగియడంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు రాజకీయ క్యాంపులోకి వెళ్లిపోయారు. గురువారం రాత్రి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నేతృత్వంలో 34 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు క్యాంపునకు తరలి వెళ్లారు. కాంగ్రెస్‌కు చెందిన 34 మంది అభ్యర్థుల్లో 20 మందిని ప్రత్యేక బస్సులో క్యాంపునకు తరలించగా, మరో 14 మంది అభ్యర్థులను కూడా మరొక వాహనంలో క్యాంపున కు అధికార పార్టీ నేతలు తరలించే ప్రయత్నాలు చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. నేడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్న సమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులను ముందస్తుగా క్యాంపునకు తరలించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు రెండు పార్టీల నేతలు రాజకీయ సమరానికి రంగం సిద్ధం చేయడం బెల్లంపల్లి పాలిటిక్స్‌ను వేడెక్కిస్తోంది.

# లెక్క తేలేది నేడే

- మున్సిపోల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- పది గంటల్లోపే తొలి ఫలితం

4లో..




**ఇదీ మున్సి 'పోల్' లెక్క**

| | |
|---|---|
| మున్సిపాలిటీల సంఖ్య | 116 |
| వార్డుల సంఖ్య | 2,582 |
| ఏకగ్రీవమైన వార్డులు | 12 |
| వాయిదాపడిన వార్డులు | 1 |
| మిగిలిన వార్డులు | 2,569 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 10,719 |
| కార్పొరేషన్ల సంఖ్య | 7 |
| డివిజన్ల సంఖ్య | 414 |
| ఏకగ్రీవమైన డివిజన్లు | 2 |
| మిగిలిన డివిజన్లు | 412 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 2,225 |

రాష్ట్రంలో పురపోరు తుది దశకు చేరింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్య ర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలిపోనున్నది. 116 మున్సిపాలి టీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో జరి గిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రి య శుక్రవారం ఉదయం 8 గంట లకు ప్రారంభం కానున్నది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. మున్సిపాలిటీల తొలి ఫలితం 10 గంటల్లోపే వచ్చే అవకాశం ఉన్నది. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాస్త ఆలస్యమవుతాయని ఎస్ఈసీ వర్గాలు వెల్ల డించాయి. రాష్ట్రవ్యా ప్తంగా మొత్తం 136 ఓట్ల లెకింపు కేంద్రాలను సిద్ధం చేశారు.

## పసికూనపై ఇషాన్, పాండ్యా పంజా..

నమీబియాను చిత్తుచేసిన టీంఇండియా



పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్ ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు రెఢీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హార్దిక్ పాండ్యా (52)ల మెరుపులు తోడవ్వ గా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది.

4లో..

## 15 రోజుల్లో ఉద్యోగులు, పెన్షనర్లకు నూతన ఆరోగ్య పథకం

ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం

అంతే మొత్తం ప్రభుత్వం భరించేలా నిర్ణయం..

త్వరలో మార్గదర్శకాలు

5లో..

TELANGANA STATE GOVERMENT

EMPLOYEES HEALTH SCHEME

మరో పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథ కాన్ని ప్రారంభించాలని ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం నిర్ణయించింది.ప్రభుత్వం ప్రతిపాదించిన ఉద్యోగుల నూతన హెల్త్‌సీమ్‌కు ఉద్యోగులు తమ బేసిక్ వేతనంలో 1.5% మొత్తాన్ని, సర్కార్ కూడా 1.5% కేటాయించాలన్న ప్రతిపాదనను భేటీలో అంగీక రించారు .



## రాహుల్ సభ్యత్వం రద్దు..

ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలి

లోక్‌సభలో తీర్మానానికి బీజేపీ ఎంపీ దూబే నోటీసు

**న్యూఢిల్లీ :** విపక్ష నేత రాహుల్ గాంధీ దేశాన్ని తప్పుదారి పట్టించారని ఆరోపిస్తూ ఆయనపై లోక్‌సభలో ఒక ముఖ్యమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు నోటీసు ఇచ్చినట్లు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే గురువారం వెల్లడించారు. రాహుల్ గాంధీ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన ఎన్నికల్లో పోటీచేయకుండా జీవితకాల నిషేధం విధించాలని ఈ నోటీసులో కోరినట్లు ఆయన తెలిపారు. దేశానికి కీడు చేయాలని చూస్తున్న జార్జి సోరోస్ వంటి శక్తుల సాయంతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న రాహుల్ గాంధీపై లోక్‌సభలో తీర్మానానికి నోటీసు ఇచ్చినట్లు పార్లమెంట్ వెలుపల పీటీఐతో మాట్లాడుతూ దూబే వెల్లడించారు. జార్జి సోరోస్ ఓ హంగేరియన్-అమెరికన్ సంపన్న పెట్టుబడిదారుడు, దాత. ఉదారవాదులకు మద్దతు ఇస్తున్నారంటూ ప్రపంచవ్యాప్తంగా మితవాద సంస్థలు తరచుగా సోరోస్‌పై నిందలు వేస్తాయి. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుని భారతదేశ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీపడిందని రాహుల్ గాంధీ లోక్‌సభలో ఆరోపించిన మరుసటి రోజే బీజేపీ నుంచి ఈ ప్రతిస్పందన వెలువడడం గమనార్హం.

## బ్లాక్మెయిల్ జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం

కలానికి పట్టిన చీడ వదిలేదెలా?



మిన్ను విరిగి మీదపడినా పాత్రికేయ కట్టు బాట్లను మీరకుండా ఉండాలి . నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చకుండా తమ వృత్తి బాధ్యతలను నెరవేర్చాలి.

2లో..

## హైదరాబాద్‌లో కారుదే గెలుపు



రాష్ట్రానికి బీఆర్ఎస్సే శ్రీరామరక్ష.. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. శేరిలింగంపల్లిలో క్లీన్ స్వీప్ చేస్తాం

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

6లో..

ఎన్ని కార్పొరేషన్లు చేసినా హైదరాబాద్ మహానగరంలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎగిరేది మాత్రం కచ్చితంగా గులాబీ జెండాయేనని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ధీమా వ్యక్తంచేశారు. అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో 12 ఏండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. పూజకు పనికిరాని పువ్వు బీజేపీ అని ఎద్దేవా చేశారు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా ఇంటోడు ఉండాలని పెద్దలు చెప్తారని, అందుకే ఈ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని స్పష్టంచేశారు.

## మూసీ ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి



గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి రండి

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

6లో..

# బ్లాక్మెయిల్ జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం

## కలానికి పట్టిన చీడ వదిలేదెలా?



కే.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం 13.02.2026

**ప్రజాస్వామ్యానికి** మీడియాని కావలిగా చెబుతారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయశాఖల తర్వాత పాత్రికేయమే నాలుగో స్తంభంగా,ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్నది. ఇంత ప్రాముఖ్యం కల్గిన పాత్రికేయానికి ప్రశ్నించే స్వేచ్ఛ ఏమేర ఉన్నదో అంతే స్థాయిలో కట్టుబాట్లు కూడా ఉన్నాయి. స్వీయ నియంత్రణ ఉండాల్సిన అవసరం కూడా ఉన్నది. పత్రికలు, మీడియాలకి ప్రజాసమస్యలే ప్రధాన అజెండాగా ఉండాలి. ఆ దిశగా అక్షరాలకు పదును పెట్టాలి. అవినీతి,అక్రమాలు, లంచగొండితనంపై అక్షరాయుధాలను సంధించాలి. అయితే ఈ క్రమంలో పాత్రికేయ విలువలను, కట్టుబాట్లను, హద్దులను దాటరాదు. ఏ వార్త రాసినా..కథనాన్ని ప్రచురితం చేసినా ప్రజాహితమే ఉండాలి. వ్యవస్థలలోని మంచీచెడులను వెలుగులోకి తీసుకరావాలి.అయితే ఇటీవల పాత్రికేయంలో బ్లాక్‌మెయిలింగ్ అనే పదం పదేపదే విన్పిస్తోంది. అసలు ఈ బ్లాక్‌మెయిల్ విధానం ఏంటో ఒకసారి పరిశీలిద్దాం. ఒక వ్యక్తి లేదా ప్రభుత్వ ఉద్యోగి లేదా ఒక కంపెనీ లేదా వ్యవస్థల్లో ఎక్కడో ఓ చోట తప్పు జరిగింది. ఆ తప్పు మూలంగా చాలామందికి నష్టం కలుతుందనుకుంటే..అలాంటి తప్పును తెలుసుకున్న పాత్రికేయులు ఆ విషయాన్ని సమాజహితం కోరి వెలుగులోకి తీసుకరావాలి.అయితే జరిగిన తప్పును వెలుగులోకి తీసుక రాకుండా తనకు తెలిసిన విషయాన్ని తప్పు చేసిన వ్యక్తి లేదా వ్యవస్థ ముందు నిలిపి బేరసారాలు అడటమే బ్లాకమెయిలింగ్‌గా చెప్ప వచ్చు. చేసిన తప్పును బయట ప్రపంచానికి తెలియజేయకుండా దాచిపెట్టడానికి ఆర్థికంగా లేదా ఇంకో రకంగా లాభపడటమే ఈ విధానంలో ముఖ్య విషయం. బేరం కుదిరితే తనకు తెలిసిన విషయాన్ని కప్పిపుచ్చుతారు. సమాజహితానికి ఉపయోగపడే నిజమైనా దాన్ని దాచి లాభం పొందుతారు. అయితే ఇలాంటి బ్లాక్‌మెయిలింగ్ విధానం ఇటీవల మీడియాలో బాగా పెరిగిపోయిందనే అపవాదు ఉన్నది. చాలా మీడియాలు కేవలం ఈ విధానాన్ని నమ్ముకునే మనుగడ సాగిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా యంత్రాంగాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలు, వ్యక్తులు, సంస్థలపై నిఘా ఉంచి లోపాలను వెతికిపట్టుకుం టున్నారు. ధనార్జనే ధ్యేయంగా కొన్ని సూడో మీడియాలు తమ కార్యకలాపాలను నడుపుతున్నాయనే ఆరోపణలు నలువైపులా విన్పిస్తున్నాయి. జర్నలిజం కట్టుబాట్లను, నైతికతను వీడి ఈ పద్దతుల్లో పాత్రికేయాన్ని ఉపయోగిస్తున్న కొందరి మూలంగా యావత్ జర్నలిజమే ప్రమాదంలో పడిపోయింది. బ్లాక్‌మెయిలింగ్ విధానంలో పాత్రికేయాన్ని కొనసాగిస్తే తేలిగ్గా ధనార్జన చేయవచ్చనే దురాశతో కొందరు కొత్త వ్యక్తులు జర్నలిస్టులుగా అవతారమెత్తి నిత్యం ఎక్కడో ఓ చోట పోలీసులకు దొరికిపోయి కటకటాలపాలవుతున్నారు. వ్యక్తుల వ్యక్తిగత జీవితాల్లోకి కూడా తొంగి చూస్తూ దొరికిన తప్పులు లేదా అవకతవకలను చూపెట్టి భయపెడుతూ బేరసారాలకు దిగడం ఒక్కోసారి శృతి మించితోంది. ఆరు సంవత్సరాల క్రితం ఓ జిల్లాలో ఈ బ్లాక్‌మెయిల్ విధానం ఒకటి బయపడింది.ఈ క్రమంలో ఆశ్చర్య పోయే విషయాలు వెలుగుచూశాయి. ఓ మీడియా సంస్థను అడ్డం పెట్టుకుని నలుగురైదుగురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఇందులో కొందరు యువతులు కూడా ఉన్నారు. సమాజంలో పేరు ఉన్న వ్యక్తులు లేదా బాగా డబ్బున్న వ్యక్తులు లేదా ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేసుకుని వీరు తమ ప్రణాళికను అమలు చేసేవారు. మొదటగా తాము టార్గెట్ చేసిన వ్యక్తితో ఫోన్ ద్వారా యువతులు పరిచయం పెంచుకుంటారు. అనంతరం మాటలు బాగా కలిపి ముగ్గులోకి దింపుతారు. తాత్కాలిక సుఖాలను కోరిన సదరు పెద్ద మనుషులు విచక్షణ కోల్పోయి ఈ ముఠా వలలో చిక్కుతారు. ప్రణాళిక ప్రకారం సదరు యువతులు ఆ పెద్ద మనుషులని రంగంలోకి దింపుతారు. అంతా సవ్యంగా సాగుతున్నదనే క్రమంలో ముందుగా ప్రణాళిక ప్రకారం కాపు కాచి ఉన్న ముఠా సభ్యులు కెమారాలను తీసుకపోయి సదరు పెద్ద మనుషుల రాసలీల వ్యవహారాన్ని రాద్ధాంతం చేస్తారు. బెదిరిస్తారు.. డబ్బులు డిమాండ్ చేస్తారు. డబ్బులు ఇవ్వకపోతే మొత్తం వ్యవహారాన్ని రచ్చరచ్చ చేస్తామనే హెచ్చరికలు జారీ చేస్తారు.దీంతో తమ పరువు ఎక్కడ బజారున పడుతుందోననే భయంతో ఈ ముఠా బ్లాక్ మెయిలింగ్‌కు తలొగ్గి లక్షలాది రూపాయలను సమర్పించు కుంటారు. ఇలా చాలామంది ఈ ముఠా వలలో చిక్కారు. లక్షలాది రూపాయలను సమర్పించుకున్నారు. అయితే ఈ వ్యవహారం శృతిమించడంతో ఓ పెద్దమనిషి పోలీసులను ఆశ్రయించడంతో ఈ ముఠా గుట్టంతా బయట పడింది. అదేవిధంగా మీరు చేసే పని చట్టప్రకారం లేదు..నిబంధ నల ప్రకారం నాణ్యత పాటించడంలేదు. అక్కడ కబ్జా చేశారు..ఇక్కడ అక్రమ కట్టడాలు చేశారు..ఇలా ఎన్నో గుట్టులను వెతుకుతూ తెలిసిన నిజాన్ని వెలుగులోకి తీసుకరాకుండా బేరాలకు దిగడం నూటికి నూరుశాతం అనైతి కమే. సమాజహితాన్ని కోరేదే పాత్రికేయం. వ్యవస్థలో లోపాలను ఎండగట్టే స్వేచ్ఛ మీడియాకు ఉన్నది. అలా ఉన్న స్వేచ్ఛని బ్లాక్‌మెయిలింగ్‌తో దుర్వినియోగం చేయడం పాత్రికేయం కానే కాదు. అందుకే అసలు సిసలు పాత్రికేయానికి స్వీయ నియంత్రణ, కట్టుబాట్లు ఉంటాయి. తెలిసిన లోపాన్ని లేదా తానే స్వయంగా వెతికి పట్టుకున్న లోపాన్ని వెలుగులోకి తీసుకరాకుండా దాచిపెట్టడం కోసం సదరు బాధ్యులతో బేరసారాలు కుదరని పక్షంలో బాధ్యులను లొంగ తీసుకోవడానికి కొందరు ఇంకో పద్దతి వాడుతున్నారు. 'అక్కడ అక్రమాలు..ఇక్కడ రాసలీలు' పూర్తి కథనం త్వరలో..అంటూ వివిధ రకాల శీర్షికలతో బ్లాక్‌మెయిలింగ్ దందాకు దిగే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. బేరం కుదిరితే ఆ కథనం ఎన్నటికీ రాదు.. బేరం కుదరకపోతే పైపైన తెలిసీ తెలియనట్లుగా ఒక శాంపిల్ కథనం ప్రచురిస్తారు. మిగతా తర్వాతి సంచికలో అని వదులుతారు..ఇది చూసి భయపడి బేరాన్ని కుదర్చుకుంటే ఇక తర్వాత సంచికలు మారినా ఆ కథనం కన్పించదు. ఇలా ఎన్నో ఎత్తుగడలు, దందాలు, ప్రణాళికలు బ్లాక్‌మెయిలింగ్ జర్నలిజంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇలాంటి జర్నలిజం క్యాన్సర్‌కన్నా ప్రమాదం. ఈ క్యాన్సర్‌ని అరికట్టకపోతే మొత్తం పాత్రికేయ వ్యవస్థనే సర్వనాశనం చేస్తుంది. అందుకే జర్నలిజంలోకి కొత్తగా అడుగుపెట్టాలనుకునేవారు మొదటగా పాత్రికేయ వృత్తి గొప్పదనాన్ని తెలుసుకోవాలి. నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిజం ఔన్నత్యాన్ని పదేపదే మననం చేసుకుంటూ ఉండాలి.మిన్ను విరిగి మీదపడినా పాత్రికేయ కట్టుబాట్లను మీరకుండా ఉండాలి . నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చకుండా తమ వృత్తి బాధ్యతలను నెరవేర్చాలి. అప్పుడే నాలుగో స్తంభం గట్టిగా నిలబడుతుంది. ఆ దిశగా పాత్రికేయులంతా అడుగులు వేయాల్సిన తరుణమిదే.

**ఇంకో కథనంతో మరో వ్యాసంలో**

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190




## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

ప్రభుత్వ అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో మాట్లాడారు. సబ్ డివిజన్ పరిధిలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమ పనులు, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి సొంత భవన నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం జరిగే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ సిబ్బందికి త్రాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని, ఓట్ల లెక్కింపులో



పొరపాట్లు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేలా చూడాలన్నారు. కలెక్టర్ దీపక్ కుమార్ వెంట బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహసిల్దార్ లావుడియా కృష్ణతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వార్డులు, మందుల నిలువలు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఆసుపత్రికి అవస రమైన వైద్య పరికరాలు, సామాగ్రిని సమకూ రుస్తామని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాన్ని సందర్శించి పాఠశాలలో



జరుగుతున్న నిర్మాణ పనులను పరిష్కరించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని చెప్పా రు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవ సర సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచాలని, ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సమర్థం చేయడంతో పాటు సబ్జెక్టులలో వెనుక పడ్డ విద్యార్థులపై దృష్టి పెట్టాలని కోరారు.

# వైసీపీ పాలనలో రాష్ట్రంలో అంధకారం

**కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతున్నాయి**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు**

**జనోదయ : డి హీరేహాళ్, ఫిబ్రవరి 12**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధికి కీలకమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు జీవనాడిగా నిలిచే పలు ప్రాజెక్టులపై సరైన దృష్టి పెట్టకుండా, అవసరమైన నిధులను నిలిపివేసి, పనులను కావాలనే ఆలస్యం చేసి సీమ ప్రజల ఆశలను దెబ్బతీశారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తైతే రైతులకు విస్తృత ప్రయోజనం కలుగుతుందని తెలిసినా, రాజకీయ కారణాలతో వాటిని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. తుంగభద్ర హెచ్చెల్సీ కాలువ ఆధునికీకరణ పనులు జరగకుండా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీఓ జారీ చేసి అడ్డుకున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యమైన ఉంతకల్లు రిజర్వాయర్ మరియు బీటీపీ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అసెం బ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం రాయల సీమకు న్యాయం చేసే దిశగా కట్టుబడి ఉందని, పెండింగ్‌లో



ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు స్పష్టం చేశారు.

## సింగరేణి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ అధికారి




సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికా రి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెం దిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశా రు. రవాణా, భూమి రికార్డులు , సామాజిక సంక్షే మంలో విస్తృత అనుభ వం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ , భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# బుగ్గలో చక చకా ఏర్పాట్లు

**ఈనెల 14 నుండి జాతర ప్రారంభం**

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 12:**

ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు నిర్వహించే జాతర కోసం నిర్వహణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పనులు చక చకా జరుగుతున్నాయి. ఈనెల 14 నుండి ప్రారంభమైన జాతర 16 వరకు కొనసాగుతుంది. ఈసారి బుగ్గ రాజరాజేశ్వరుని సన్నిధికి రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం కనిపిస్తుంది. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఈసారి ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ దూడం మహేష్ ఆధ్వర్యంలో సభ్యులు మంద ఉదయ వికాస్, పెద్ది రాజేందర్, చిలువేరు అరవిందు, సుంకరి రాజేశం, మీస రమేష్, కూరల పుష్ప, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ మంద అనిత, కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ, వార్డు సభ్యులు భావండ్లపల్లి భరత్, నాయకులు నాతరి మూర్తిలు గత వారం రోజులుగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

**..పూర్తయిన ఏర్పాట్లు....**

బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద శివరాత్రి జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయి. శివాలయంతో పాటు హనుమాన్ దేవాలయానికి రంగులద్ది ముస్తాబు చేశారు. పుణ్య కోనేటిని శుభ్రం చేశారు. దేవస్థానం పరిసరాల్లో నేలను చదును చేశారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్‌లను నిర్మించారు. ఎండ వేడిమి లేకుండా షామియా



నాలను ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి కార్యక్రమాల కోసం విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. వీఐపీలు, ప్రభుత్వ అధికారులు, పాత్రికేయులతో పాటు వైద్య శిబిరం నిర్వహించే సిబ్బంది కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. బెల్లంపల్లి నుండి ఆర్టీసీ బస్సులు నడిచేందుకు మట్టి రోడ్డు పై మొరం పోసి మరమ్మతులు జరిపించారు. రెబ్బెన, తాండూర్, బెల్లంపల్లి మీదుగా వచ్చే భక్తులు కన్నాల రోడ్డు మీదుగా జాతరకు చేరుకొని వెళ్లేటప్పుడు బుగ్గ గోండు గూడెం మీదుగా వాహనాలను మళ్లించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమ గూడెం, దేవాపూర్ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం బుగ్గ, కాసిపేట రోడ్డుకు మరమ్మతులు చేశారు.





**ఏర్పాట్లను పరిశీలించిన ప్రముఖులు**

బుగ్గ దేవస్థానం వద్ద చేపడుతున్న శివరాత్రి జాతర ఏర్పాట్లను గురువారం సాయంత్రం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పరిశీలించారు. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జాతరఉత్సవ కమిటీ చైర్మన్ దూడం మహేష్ తో పాటు సభ్యులను ఆదేశించారు. జాతరలో సేవల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చే భక్తులకు అవకాశం కల్పించాలని సూచించారు. అంతకుముందు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు.

# పసికూనపై ఇషాన్, పాండ్యా పంజా..

**నమీబియాను చిత్తుచేసిన టీంఇండియా**

పొట్టి ప్రపంచకప్‌లో యూఎస్ఏపై స్వల్ప తేడాతో నెగ్గిన భారత్.. రెండో మ్యాచ్‌లో పంజా విసిరింది. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు రెఢీ అంటూ టాప్ గేర్ ఆటతో నమీబియాను చిత్తు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) ఊచకోతకు, హార్దిక్ పాండ్యా(52)ల మెరుపులు తోడవ్వగా.. ప్రత్యర్థికి 210 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా 93 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో ఓపెనర్లు దూకుడుగా ఆడినా.. వరుణ్ చక్రవర్తి(3-7) ఒకే ఓవర్లో రెండు వికెట్లతో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది. ఆతిథ్య భారత జట్టు ప్రపంచకప్‌లో అదిరే ప్రదర్శన చేసింది. యూఎస్ఏపై తేలిపోయిన టాపార్డర్.. ముఖ్యంగా ఓపెనర్ ఇషాన్ కిషన్(61) నమీబియాపై పిడుగల్లే విరుచుకుపడగా.. హార్దిక్ పాండ్యా(52) విధ్వంసంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. అనంతరం బంతితో వరుణ్ చక్రవర్తి(3-7) మ్యాజిక్ చేయగా ప్రత్యర్థి బ్యాటర్లు క్రీజులో నిలవలేక పోయారు. బ్యాటుతో మెరిసి, రెండు వికెట్లు తీసిన పాండ్యా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. 93 పరుగుల విజయంతో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు మేము రెఢీ అని హెచ్చరికలు పంపింది టీమిండియా.

**వరుణ్ మ్యాజిక్..**

టీమిండియా నిర్దేశించిన భారీ ఛేదనను నమీబియా ఓపెనర్లు దూకుడగా ఆరంభించారు. లోరెన్ స్టీన్ కాంప్(29), జన్ ఫ్రైలింక్(22)లు భారత పేసర్లను ఒత్తిడిలో పడేస్తూ బౌండరీలతో చెలరేగారు. ఈ జోడీని అర్ష్‌దీప్ సింగ్(1-36) విడదీసి




తొలి బ్రేకిచ్చాడు. కానీ, వరుణ్ చక్రవర్తి మలుపు తిప్పాడు. 10వ ఓవర్లో రెండు వికెట్లు తీసి నమీబియాను కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాతి ఓవర్లో కెప్టెన్ ఎరాస్మస్ (18) ఔటయ్యాడు. అక్షర్ పటేల్ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అతడు..ఈసారి మరోషాట్‌కు యత్నించి తిలక్ వర్మ చేతికి చిక్కాడు.. అంతే.. 88కే ఐదు వికెట్లు పడ్డాయి. బుమ్రా డైవింగ్ క్యాచ్‌తో మలన్ కుర్గర్(5)ను పెవిలియన్ పంపగా అప్పటికే నమీబియా ఓటమి ఖాయమైంది. కాసేపు ప్రతిఘటించిన రూబెన్ ట్రంపుల్‌మన్ (6)ను బుమ్రా బౌల్డ్ చేయగా.. హార్దిక్ తన చివరి ఓవర్లో వరుసగా ఇద్దరిని ఔట్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. చివరి బ్యాటర్ గ్రీన్ షాట్ ఆడబోగా వికెట్లకు తాకడంతో టీమిండియా పొట్టి కప్‌లో వరుసగా పదో విజయం నమోదు చేసింది. ఈ ఎడిషన్‌లో రెండో విజయంతో సూర్యకుమార్ సేన గ్రూప్ ఏ పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది.






**చితక్కొట్టిన పాండ్యా, ఇషాన్**

పొట్టి ప్రపంచకప్ ఆరంభ పోరులో తేలిపోయిన భారత బ్యాటర్లు నమీబియాపై ఉతికేశారు. ఓపెనర్ ఇషాన్ కిషన్(61) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగి ప్రత్యర్థి బౌలర్ల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీశాడు.. మెరుప అర్ధశతకంతో భారీస్కోర్‌కు పునాది వేసిన ఇషాన్ ఔటకాగానే.. మిడిలార్డర్ అతడిని అనుసరించారు. అయితే.. ఆఖర్లో హార్దిక్ పాండ్యా(52), శివం దూబే(23)లు తమ స్టయిల్ మెరుపులతో ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఆఖరి రెండు ఓవర్లలో నాలుగు వికెట్లు పడడంతో 208కే టీమిండియా పరిమితమైంది. లేదంటే.. 220 పైగా స్కోర్ చేసేది.

# పురతీర్పు నేడే..

## మున్సి పోల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు
## తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
## 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
## పది గంటల్లోపే తొలి ఫలితం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 :** రాష్ట్రంలో పురపోరు తుది దశకు చేరింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో తేలిపోనున్నది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. మున్సిపాలిటీల తొలి ఫలితం 10 గంటల్లోపే వచ్చే అవకాశం ఉన్నది. కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాస్త ఆలస్యమవుతాయని ఎస్ఈసీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 136 ఓట్ల లెకింపు కేంద్రాలను సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటుచేశారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం బీఎన్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యా నాయక్ తెలిపారు.

**ఓట్ల లెకింపు, ఫలితాల వెల్లడి ఇలా..**

ఓట్ల లెకింపు పారదర్శకంగా జరుగడానికి ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్నట్లు ఎస్ఈసీ కార్యదర్శి లింగ్యా నాయక్ తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. మొదట పోస్టల్ బ్యాలెట్ల లెకింపును చేపడుతారు. ఆ తర్వాత సాధారణ బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తారు. ఒకో వార్డు బ్యాలెట్ బాక్సులను వరుసగా లెకింపు టేబుళ్ల వద్దకు చేరుస్తారు. ప్రతి పోలింగ్‌స్టేషన్ బ్యాలెట్లనూ 25 చొప్పున కట్టలుగా కడతారు. వార్డులోని అన్ని పోలింగ్‌స్టేషన్ల బ్యాలెట్ కట్టలను ఒక డ్రమ్‌లో వేసి క్షుణ్ణంగా కలుపుతారు. ఆ తర్వాతే వివరణాత్మక లెక్కింపు మొదలవుతుంది. ప్రతి రౌండ్‌లో డ్రమ్ నుంచి 1,000 బ్యాలెట్ పేపర్లను (40 కట్టలు) తీసి లెకింపు టేబుళ్లకు పంపిస్తారు. చెక్ ట్రేలలో అభ్యర్థుల వారీగా, నోటా, సందేహాస్పద ఓట్లను వేరు చేస్తారు. ప్రతి బ్యాలెట్‌ను అభ్యర్థుల ఏజెంట్లకు చూపిన తర్వాతే లక్కిస్తారు. 100 ఓట్లు పూర్తికాగానే ఒక కట్టగా కడతారు. ప్రతి రౌండ్ ముగిసిన వెంటనే అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లు, తిరసరించిన ఓట్ల వివరాలను రిజల్ట్ షీట్‌లో నమోదు చేసి, ఏజెంట్ల సంతకాలు తీసుకొంటారు. వార్డులోని అన్ని ఓట్ల లెకింపు పూర్తయి, రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించిన తర్వాత అధికారికంగా ఫలితాలను ప్రకటించి, విజేతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు.

**కేంద్రాల్లోకి వీరికే అనుమతి**

ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి కేవలం లెక్కింపు పర్యవేక్షకులు, సహాయకులు, అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. చెల్లుబాటయ్యే పాస్‌లు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతిస్తారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ హాల్‌లోకి తీసుకురావ దంపై నిషేధం విధించారు. పారద ర్శకత కోసం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, కౌంటింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు.

**ఇదీ మున్సి 'పోల్' లెక్క**

| | |
|---|---|
| మున్సిపాలిటీల సంఖ్య | 116 |
| వార్డుల సంఖ్య | 2,582 |
| ఏకగ్రీవమైన వార్డులు | 12 |
| వాయిదాపడిన వార్డులు | 1 |
| మిగిలిన వార్డులు | 2,569 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 10,719 |
| కార్పొరేషన్ల సంఖ్య | 7 |
| డివిజన్ల సంఖ్య | 414 |
| ఏకగ్రీవమైన డివిజన్లు | 2 |
| మిగిలిన డివిజన్లు | 412 |
| బరిలో ఉన్న అభ్యర్థులు | 2,225 |

# పాఠశాలకు గోడ గడియారాల వితరణ

**జనోదయ మందమర్రి ఫిబ్రవరి 12:** మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమికొన్నత పాఠశాలకు గోడ గడియారాలను వార్డు సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్ లు అందజేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో 5 తరగతి గదులకు గాను 5 గోడ గడియారాలను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్ లు పాఠశాలలో ఇటీవల నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఇచ్చిన మాట నెరవేరుస్తూ పాఠశాలకు గోడ గడి యారాలు అందించడం అభినందినీయమన్నారు. దీనివల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులకు సమయ



సారిని తెలువడమే కాకుండా విద్యార్థులకు సమయం విలువ తెలుస్తుందన్నారు. గోడ గడియారాలను అందించిన వార్డ్ సభ్యులు మహేశ్వరి సాగర్ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్, ఉపాధ్యాయులు గణేష్ కుమార్, కిరణ్, రాణి, వార్డ్ సభ్యులు నగేష్,గ్రామస్థులు సిద్ధం వెంకట స్వామి, సలేంద్ర శ్రీనివాస్, జుంబిడి రాజయ్య, సుద్దుల సత్తయ్య, సల్లూరి పవన్‌లు పాల్గొన్నారు.

## సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా

# యువతతో పోలీసుల సైక్లింగ్



**జనోదయ : శేరిలింగంపల్లి ఫిబ్రవరి 12:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నార్సింగి సైకిల్ ట్రాక్‌పై సైబరాబాద్ పోలీసులు యువతతో కలిసి సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత, భద్రతా అవగాహన ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, భద్రతా చర్యలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగడం, ఇతరుల హక్కులను గౌరవించడం వంటి అంశాలపై మార్గదర్శకత్వం ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం యువతతో కలిసి సైక్లింగ్ నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ రెడ్డి స్వయంగా పోలీస్ సిబ్బందితో కలిసి సైక్లింగ్‌లో పాల్గొని కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఆయన పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్, కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, సిఆర్ హెడ్‌క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ఎస్బీ డీసీపీ సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డిసిపి సాయి మనోహర్, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు మొదలైన ఏర్పాట్లు

**జనోదయ : డి. హీరేహాళ్ , ఫిబ్రవరి 12**

మహాశివరాత్రి ఉత్సవాలకు మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ గౌసిద్దేశ్వర ఆలయంలో ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతమైనటువంటి కొండలలో నెలకొన్న శ్రీ గౌసిద్దేశ్వర ఆలయం ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవాలయం శివరాత్రి సందర్భంగా ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఇక్కడ ప్రత్యేకంగా 108 శివలింగాలు ప్రతిష్టాపన కాబడినవి ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది రెండు రోజులుగా ఏర్పాట్లను మొదలుపెట్టారు. ఈ ఉత్సవాలకు ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

కలగకుండా పోలీసులు కూడా బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అలాగే క్యూలైన్లను కూడా సక్రమంగా నిర్వహించేందుకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో గురువారం నాడు గవిసిద్దేశాలయంలో ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు.

# వెంకటాపూర్‌లో పిచ్చి మొక్కల తొలగింపు



**జనోదయ ,మందమర్రి ఫిబ్రవరి 12:**

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రోడ్డుకిరువైపుల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ గురువారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి ఆర్కే 5 కు వెళ్లే రోడ్ కు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిచ్చి మొక్కలు రోడ్డు పైకి వస్తుండటం, దీనికి తోడు మూల మలుపుల వద్ద చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీలో పూడిక పేరుకు పోయి దుర్గంధం వెదజల్లు తుందని దీని మూలంగా గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారని, గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పూడికతీత పనులను చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో ఉద్యోగులు, పెన్షనర్లకు

# నూతన ఆరోగ్య పథకం

**ఉద్యోగుల మూల వేతనంలో 1.5 శాతం**

**అంతే మొత్తం ప్రభుత్వం భరించేలా నిర్ణయం..**

**త్వరలో మార్గదర్శకాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 :** మరో పదిహేను రోజుల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని ప్రారంభించాలని ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన ఎంప్లాయిస్ హెల్త్‌కేర్ ట్రస్ట్ సమావేశానికి రా ష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సీవీ ఆనంద్, మహేశ్‌దత్ ఎకా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తుతోపాటు పలు ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ఉద్యోగుల నూతన హెల్త్‌సీమ్‌కు ఉద్యోగులు తమ బేసిక్ వేతనంలో 1.5% మొత్తాన్ని, సర్కార్ కూడా 1.5% కేటాయించాలన్న ప్రతిపాదనను భేటీలో అంగీకరించారు. హెల్త్ సీమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను మరి కొద్ది రోజుల్లో ఖరారు చేసి, ఈ ప్రతిష్ఠాత్మక పథకాన్ని ముఖ్యమంతి, ఉప ముఖ్యమంత్రితో ప్రకటింపజేయాలని సీఎస్ రామకృష్ణారావు ఉద్యోగ సంఘాల నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ పథకం వివరాలను వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో లక్షా 44 వేల మంది పెన్షనర్లు, రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా, 12.84 లక్షల మంది డిపెండెంట్లు ఉన్నారని తెలిపారు. వీరిలో నాలుగో తరగతి ఉద్యోగులు, నాన్ గెజిటెడ్, గెజిటెడ్, పెన్షనర్లు తమ బేసిక్–పేలో 1.5% మొత్తాన్ని చెల్లిస్తే సంవత్సరానికి రూ.528 కోట్లు జమ అవుతాయని, అంతే మొత్తాన్ని ప్రభుత్వం తన వాటాగా ఇస్తుందని పేర్కొన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుంచి ఇద్దరు సభ్యులు ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. ఉద్యోగులకు ఉత్తమమైన వైద్య సదుపాయాలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ప్రస్తుతం ప్రతిపాదించిన నూతన హెల్త్‌సీమ్ ఒక ముందడుగు అని సీఎస్ పేర్కొన్నారు. రానున్న కాలంలో ఈ పథకంలో మార్పులు, చేర్పులపై ట్రస్ట్ సమా వేశంలో నిర్ణయిస్తారని తెలిపారు. మరికొన్ని రోజుల్లోనే దీనికి సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించనున్నట్టు తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం



జనోదయ,మందమర్రి ఫిబ్రవరి 12:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె గురువారం సింగరేణిలో విజయవంతం అయింది. కార్మిక సంఘాల నాయకులు గనుల పైకి చేరుకొని కార్మిక చట్టాల మార్పుతో కార్మిక వర్గంపై ప్రభుత్వం దాడి చేస్తుందని దీనికి నిరసనగా కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా సమ్మెకు పిలుపు నిచ్చాయని సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరడంతో కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనడంతో సమ్మె విజయవంతం అయింది. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. బ్రిటిష్ హయాంలో కార్మిక వర్గం సుదీర్ఘ కాలం పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా అమలు చేసేందుకు కుట్ర చేస్తుందని ఇదే అమలు జరిగితే కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు హరించుకుపోవడమే కాకుండా కార్మిక వర్గం ఉనికి కోల్పేయే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహ రిస్తుందని, లేబర్ కోడ్ లు అమలయితే కార్మిక



వర్గం సుదీర్ఘ కాలం పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక హక్కులు రద్దు కావడమే కాకుండా కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారే ప్రమాద ముం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లేబ ర్ కోడ్‌లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్య మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ క్రికెట్ కప్ ప్రారంభం

**క్రీడలు యువతలో పోరాట పటిమ పెంపొందిస్తాయి**

**బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**జనోదయ, హనుమకొండ**

క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలతో పాటు పోరాట పటిమను పెంపొందిస్తాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని కాకతీయ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "కేసీఆర్ క్రికెట్ కప్–2026, 8వ సీజన్" పోటీలు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన దాస్యం వినయ్ భాస్కర్ జెండా ఆవిష్కరణ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభ బంతి వేయడంతో టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఉద్యమకారుడిగా, రాష్ట్ర నిర్మాణ శిల్పిగా ఆయన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి యువ క్రీడాకారులకు వేదిక కల్పించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన పోటీలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని చెప్పారు. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగనున్న ఈ పోటీల్లో దాదాపు 40కు పైగా జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి – రూ 51,116 రెండవ బహుమతి – రూ 31,116 ఉత్తమ బ్యాట్స్‌మన్, ఉత్తమ బౌలర్, ఉత్తమ ఆల్‌రౌండర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, నిర్వాహకులు షాకీర్, అస్లాం, వీరు, సిరాజ్, రాజేష్, రాంబాబు, కార్పొరేటర్లు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువత పెద్ద ఎత్తున హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.



# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**-కేటీఆర్ సమక్షంలో సానే విజయ్ రెడ్డి పార్టీలోకి**



**జనోదయ, శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 :** తెలంగాణ భవన్‌లో కుకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు నాయకత్వంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీరామ్‌నగర్ డివిజన్‌కు చెందిన సానే విజయ్ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విజయ్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఫల్యాలను తిరస్కరిస్తూ బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచుతున్నారనే దానికి ఈ భారీ చేరికలు నిదర్శనమన్నారు. హైదరాబాద్‌లో ఎగిరేది గులాబీ జెండానే... ఎమ్మెల్యేలు పార్టీని వదిలి వెళ్లినా క్యాడర్ అంతా కేసీఆర్ వెంటే ఉంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యా దవ్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమటి సాయి బాబా, కార్పొరేటర్ వివేకానందనగర్ డివిజన్ మాధవరం రోజాదేవి రంగారావు, చందానగర్ మాజీ కా ర్పొరేటర్ నవత రెడ్డి, రోజా, గోపిరాజు శ్రీనివాస్ రావు, ఎర్ర బెల్లి సతీ ష్, కొండాపూర్ డివిజన్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, కె.ఎన్.రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ ఎస్‌వీ రాజు, నరేందర్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించండి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు 100 ఎకరాలు బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యట నలో రెండో రోజు ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. తొలుత రాజ్‌నాథ్ సింగ్‌తో సౌత్ బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో భేటీ అయ్యి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు గురించి వివరించారు. ఈసా.. మూసీ నదుల సంగమస్థలిలో.. 1948లో మహాత్ముడి చితాభస్మాన్ని నిమజ్జనం చేసిన బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని రక్షణమంత్రిని ఆహ్వానించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి.. కృష్ణా–వికారాబాద్ రైలు మార్గాన్ని పూర్తిగా కేంద్ర నిధులతో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ వ్యయం మొత్తాన్నీ తామే భరిస్తామని ఇప్పటికే తెలియజేసిన విషయాన్ని సీఎం కేంద్ర మంత్రికి గుర్తు చేశా రు. రైలు మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని.. సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా దానిని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నామని తెలిపారు. కొడంగల్, టేకల్‌కోడ్, దౌల్తాబాద్‌లను పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం వివరించారు. అలాగే.. హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూర్, హైదరాబాద్–పుణే హైస్పీడ్ రైలు కారిడార్లకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ సమీపంలో 500 ఎక రాల స్థలం కేటాయిస్తామని రైల్వే మంత్రికి సీఎం తెలియ జేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శంషాబాద్ నుంచే హైస్పీడ్ రైలు మార్గాలని ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్ – చెన్నై హైస్పీడ్ కారిడార్ అమరావతి మీదుగా వెళుతుందని, అక్కడి నుంచి బందరు పోర్టుకు రైలు మార్గం మంజూరు చేయాలని విన్నవించారు. దాంతో డ్రైపోర్ట్ నుంచి బందరు పోర్టుకు సరకు రవాణా వేగవంతం అవుతుందని తెలియజేశారు. హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ – పుణే హైస్పీడ్ కారిడార్లు శంషాబాద్ నుంచే మొదలు పెడితే అది ట్రై జంక్షన్‌అవుతుందని వివరించారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

